క్లుప్తంగా

పంటనష్టంపై నివేదిక అందజేయాలి

గూడెంకొత్తవీధి: మిచాంగ్ తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలకు వెంటనే నష్టం అంచనా వేసి పూర్తి నివేదికను అందజేయాలని ఎంపీపీ బోయిన కుమారి అన్నారు. గూడెంలో శని వారం నిర్వహించిన వ్యవసాయ సలహా మం డలి సమావేశంలో ఆమె మాట్లాడారు. ముం పు బారిన ఉన్న పంటల పరిరక్షణపై రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచిం చారు.ఆర్‌బీకేల ఇన్‌చార్జిలు గ్రామాల్లో పొలా లను సందర్శించాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం తరఫున భరోసా ఇవ్వాలన్నారు. ఏవో మధుసూధన్ రావు మాట్లాడుతూ రాజ్ మాతో పాటు కొర్రలు, సామలు లాంటి పం టలు నష్టపోతే ఆర్‌బీకేల ఇన్‌చార్జీలు వాటి నష్టాన్ని అంచనా వేస్తారన్నారు. ఈ–క్రాప్ చేయించుకోవాలని సూచించారు. ఎంఏఏబీ చైర్మన్ మత్స్యరాజు, సభ్యులు పద్మ, బాలయ్య, పరమేష్, వెటర్నరీ అసిస్టెంట్ జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

కోరం లేక సమావేశం వాయిదా

గూడెంకొత్తవీధి: కోరం లేకపోవడంతో శని వారం నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశం ను వాయిదా వేశామని ఎంపీడీవో ఉమామహే శ్వరరావు తెలిపారు. సర్వసభ్య సమావేశం నిర్వహించేందుకు అవసరమైన కోరం లేదన్నా రు.16పంచాయతీల్లో 18 మంది ఎంపీటీసీలు ఉండగా వారిలో నలుగురు మాత్రమే వచ్చారని తెలిపారు. ఎంపీపీ బోయిన కుమారి ఆధ్యక్షతన నిర్వహించల్సిన సమావేశం వాయిదా వేశామన్నారు. అధికారులు కూడా పూర్తిస్థాయిలో రాలేదన్నారు.త్వరలో సమా వేశం నిర్వాహణ తేదీని ప్రకటిస్తామన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి సాయం


బాధిత కుటుంబానికి నగదు, బియ్యం అందజేస్తున్న నాయకులు

అడ్డతీగల: మండలం ఉప్పలపాడుకి చెందిన యాట్ల విశ్వనాథరెడ్డికి చెందిన కుటుంబం రెం డు రోజుల క్రితం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయమైం ది.ఈ కుటుంబాన్ని శనివారం జేసీఎస్ మండల కన్వీనర్ మోహన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు రాంబాబు ఆధ్వర్యంలో పలువురు నాయకులు వెళ్లి పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ.5వేల నగదు, 50 కిలోల బియ్యం అందజేశారు. ప్రభుత్వం ద్వారా తగిన సహాయం అందేలా చూస్తామని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు.

సామాజిక సాధికార బస్సు యాత్ర వాయిదా

● అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ టౌన్: అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని హుకుంపేటలో ఈ నెల 13వ తేదీన నిర్వహించతలపెట్టిన ప్రజా సామాజిక సాధికార బస్సు యాత్ర వాయిదా పడినట్లు అరకులోయ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తెలిపారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం తరఫున సహాయక చర్యలు చేపడు తున్నామన్నారు. ఈ దృష్ట్యా వైఎస్సార్‌సీపీ కేం ద్ర కార్యాలయం సూచన మేరకు బస్సు యాత్ర వాయిదా చేశామని పేర్కొన్నారు.

పథకాలపై అవగాహన

కొయ్యూరు: మండంలోని బూదరాళ్ల, చీడిపాలెం పంచాయతీల్లో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కె.కృ ష్ణారావు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అమ లుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధాని మోదీ హయాంలో దేశం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తోందన్నారు. నాయకులు అప్పల రాజు, ఈశ్వరరావు, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదుకోవాలని వినతి

అనంతగిరి: మండలంలోని చిలకలగెడ్డ పం చాయతీ మెట్టపాలెం, జీలుగులపాడు గ్రామాల్లో 70 కుటుంబాలకు చెందిన పీవీటీజీ లకు చెందిన బోట్లు, వలలను గిరిజనులు, వరద ఉధృతికి కర్రబోట్లు, వలలను కోల్పోయ ని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని శనివారం విన్నవించారు. మిచాంగ్ తుపాన్ కారణంగా గోస్తనీ పొంగి ప్రవహించడంతో సొంతగా తయారుచేసుకున్న కర్రబోట్లు, వలలు కోల్పో యమని తాటిపూడి జలాశయంలోకి కొట్టుకు పోయాయని, దీనిపై తమను ఆదుకోవాలని, శోభ పెంటయ్య తదితర గిరిజనులు కోరారు.



- నాడు–నేడు ద్వారా పాఠశాలలకు కొత్త సొబగులు
- మెరుగైన వసతి, నాణమైన విద్య
- పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య

సౌకర్యాల ఒడిలో సర్కారు బడి

టీడీపీ ప్రభుత్వ హయాంలో సర్కారీ పాఠశాలల్లో కనీస వసతులు కరవయ్యాయి. పైకప్పు లేక, పెచ్చులూడిన గోడలు, మట్టి నేలపై విద్యార్థులు కూర్చొనే దుస్థితి ఉండేది. తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు ఉండేవి కావు. అరకొర ఉపాధ్యాయులతో బోధన సాగేది.. అదంతా గతం.. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నాంది పలికారు. నాడు–నేడు ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశా లల్లో అధునాతన సౌకర్యాలు, నాణ్యమైన బోధన ఆహ్లాదకరమైన వాతావరణం సంతరించు కోవడంతో చదువుల తల్లి ఒడి పులకించిపోతోంది. తమ పిల్లలను సర్కారు బడుల్లో చదివిం చేందుకు తల్లిదండ్రులు ఆసక్తి కనబరుస్తున్నారు. మారిన ప్రభుత్వ పాఠశాలల రూపురేఖ లతో ఇది కదా అభివృద్ధి అని సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది.


అడ్డతీగల మండలం పాపంపేట ఎంపీపీ పాఠశాల

అడ్డతీగల: నాడు టీడీపీ ప్రభుత్వ అసౌకర్యాల చెం తనే పాఠశాలలు కునారిల్లుతూ ఉండేవి. నేడు ఆ పరిస్థితులు మారాయి. గత పాలకులు నిర్లక్ష్యం వహించిన విద్యా వ్యవస్థకు నూతన జవసత్వాలను జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చింది. కనీస వసతులు లేని పాఠశాలల్లో అధునాతన సౌకర్యాల కోసం నాడు–నేడు పథకం కింది ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించి, సర్కారీ బడుల్లో ఆహ్లాదకర మైన వాతావరణానికి నాంది పలికింది. శిథిలమైన భవనాలు, కటిక నేలపై కూర్చొని చదువుకునే చిన్నారులకు నేడు డెస్కులతో కూడిన బెంచీలు, మట్టి నేల స్థానే టైల్స్‌తో అందంగా తయారుచేసిన గదులు, గోడలపై ఆలోచనాత్మకమైన విజ్ఞానాన్ని పెంపొందించే రంగు రంగుల బొమ్మలతో ప్రభుత్వ బడులు కొత్త సొబగులు దర్శనమిస్తు న్నాయి. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రభుత్వ పాఠశా లల రూపురేఖలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడం ఆరంభించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు విడతల్లో విడుదల చేసిన నిధు లతో పాఠశాలల్లో వాతావరణం మారిపోయింది. దీంతో తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలనే ఆశక్తి పెరిగింది.

● అడ్డతీగలలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో మొదటి విడతలో రూ.29.03 లక్షలు, రెండవ విడతలో రూ.22.95 లక్షలు కేటా యించి పాఠశాలలో మరమ్మతులు, టైల్స్, మరు గుదొడ్లు, కాంపౌండ్‌వాల్, ఫర్నీచర్, గోడలపై అం దమైన చిత్రపటాలు తదితర పనులు చేయించారు.

● గొంటువానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో రూ.25.94 లక్షలు నిధులతో తరగతి గదుల్లో ఫర్నిచర్,టైల్స్, సీసీ రోడ్లు, రంగులు, ఎలక్ట్రికల్ పనులు చేయించారు.

● రాయపల్లిలో గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలో మొదటి విడతలో రూ.21.88 లక్షలు, రెండవ విడతలో రూ.14.32 లక్షలు కేటాయించి మరమ్మతులు, మరుగుదొడ్లు, టైల్స్, ఎలక్ట్రికల్ పనులు, ఫర్నీచర్ వంటి సౌకర్యాలు ఏర్పాటుచేశారు. రూ.13 లక్షలు వెచ్చిం చి పాఠశాల భవనాల్లో మరమ్మతులు చేయించి టైల్స్ వేయించారు.

● అడ్డతీగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.22.8 లక్షలు కేటాయించి పాఠశాల భవనాల్లో ఎలక్ట్రికల్ పనులు,వంటషెడ్,నీటి సరఫరా, భవనా లకు మరమ్మతులు చేయించారు.

72 పాఠశాలల్లో అభివృద్ధి పనులు

అడ్డతీగల మండల వ్యాప్తంగా వివిధ యాజమా న్యాల కింది ప్రభుత్వ ఆధీనంలో 87 పాఠశాలలు ఉండగా రెండు విడతల్లో 72 పాఠశాలల్లో నాడు–నేడు పథకం కింది వివిధ అభివృద్ధి పనులు చేశారు. మన బడి నాడు–నేడు ఫేజ్–1లో 16 పాఠశాలలను ఎంపిక చేసి వాటికి రూ.రూ.3.22 కోట్లు నిధులు కేటాయించారు.ఆ నిధులతో 16 పాఠశాలల్లో అభి వృద్ధి పనులు పూర్తి చేశారు. ఫేజ్–2లో 31 పాఠశా లలు ఎంపిక చేశారు. రూ.7.81 కోట్లు కేటాయించా రు.16 చోట్ల పనులు పూర్తి కాగా 15 పాఠశాలల్లో వివిధ దశల్లో పనులు జరుగుతున్నాయి. ఫేజ్–2ఎ లో 25 పాఠశాలలను ఎంపిక చేయగా రూ.52.77 లక్షలు కేటాయించారు. వీటిలో 16 పాఠశాలలు ఫేజ్–2లోనివి కాగా 9 పాఠశాలలుకు కొత్తగా ఎం పిక చేసి నిధులు కేటాయించారు.


కోనలోవ ఎంపీపీ పాఠశాలలో పరీక్ష రాస్తున్న చిన్నారులు

మండలం : అడ్డతీగల		
పంచాయతీలు	:	22
గ్రామాలు	:	99
ఎంపీ పాఠశాలలు	:	35
యూపీ పాఠశాల	:	1
ప్రాథమిక పాఠశాలలు	:	37
ఆశ్రమ యూపీ పాఠశాలలు	:	4
ఆశ్రమ ఉన్నత పాఠశాలలు	:	4
జెడ్పీ పాఠశాలలు	:	4
గురుకుల పాఠశాల	:	1


ఎల్లవరం ఎంపీపీ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు


వీరభద్రపురం ఎంపీయూపీ పాఠశాలలో డిజిటల్ విద్యా బోధన

అడ్మిషన్లు పెరుగుతున్నాయి



రాష్ట్ర ప్రభుత్వం నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలల్లో మెరుగైన వసతులు అందుబా టులోనికి తీసుకొచ్చింది. బడుల్లో నాణ్యమైన భోజనం, ఉత్తమ బోధన ఇతర సదుపాయాల కల్పనతో తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్య పట్ల ఆశక్తి పెరిగింది. విద్యార్థుల అడ్మిషన్‌లు ఏటా పెరుగుతున్నాయి.

– పి.శ్రీనివాసరావు, ఎంఈవో

వసతుల్లేక ఇబ్బంది పడేవాళ్లం



ఆశ్రమ పాఠశాలలో సరైన వస తుల్లేక ఇబ్బంది పడేవాళ్లం. తరగతి గదుల్లో కూర్చోవ డానికి బెంచీలు లేక నేలపై కూర్చొనేవాళ్ళం.ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.ఇనుప బెం చీలు,పాఠశాలలో ఇతర సౌకర్యాలు ఏర్పాటుచేశారు. నాడు–నేడు పనులతో మా ఇబ్బందులు తొలగాయి.

– ఈజా ప్రసాద్, పదో తరగతి,గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల,అడ్డతీగల

సౌకర్యాలు పెంచారు



ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఆధు నిక సౌకర్యాలు అందుబాటు లోనికి తీసుకురావడం వల్ల ప్రశాంతమైన వాతావరణంలో మంచి విద్యా బోధన జరుగుతుంది.ప్రభుత్వం అందిస్తున్న అమ్మఒడి వంటి పథకంతో మా ఆర్థిక అవసరాలు తీరుతుండగా మంచి విద్య మా బిడ్డలకు అం దుతుంది.

– సత్తి లోవలక్ష్మి, భీముడుపాకలు

పార్టీ మరింత బలోపేతానికి కృషి


జగబంధును సన్మానిస్తున్న సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు

ముంచంగిపుట్టు: వైఎస్సార్‌సీపీ జీసీఎస్ జిల్లా కో–ఆర్డి నేటర్‌గా అరబీరు జగబంధు నియామకంపై నాయ కులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు జగబంధును దుశ్శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా జగబంధు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీలో పనికి తగిన గుర్తింపు ఎప్పుడూ ఉంటుందన్నారు. పార్టీ మరింత బలోపేతానికి తన వంతు శాయశక్తుల కృషి చేస్తానన్నారు. 2024లో మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. జీవితాంతం తాను, తన కుటుంబం సీఎం జగనన్నకు రుణపడి ఉంటామన్నారు. తనకు పదవి రావడంపై ఎమ్మె ల్యేలు భాగ్యలక్ష్మీ, పాల్గుణ, ఎంపీ మాధవి, జెడ్పీ చైర్ పర్సన్ సుభద్రలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామ న్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, మం డల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రమేష్, ఎంపీటీసీ సభ్యుడు గణపతి, నాయకులు జయదేవ్, తిరుపతి,జ గన్నాథం, సురేష్, సన్యాసిరావు, పిత్‌బాస్, పులిరా జు, రాజారావు, దామోదరం పాల్గొన్నారు.

నేడు ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట


ఆంజేయస్వామి విగ్రహ ఊరేగింపు

రాజవొమ్మంగి: మండల కేంద్రంలోని శ్రీరాంనగ ర్‌లో ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రసన్నాం జనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో విగ్రహ దాత జామి అప్పారావు ఆధ్వర్యంలో గ్రామస్తులు శనివారం స్వామి వారి విగ్రహాన్ని పురవీధుల్లో ఊరే గించారు.అనంతరం భారీ అన్నదానం జరుగుతుం దని భక్తులు పాల్గొవాలని కోరారు.

ఏపీటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక


విలేకరులతో మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ అధ్యక్షుడు చంద్రరావు, ప్రధాన కార్యదర్శి మహేష్

చింతపల్లిరూరల్: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య మండల నూతన కార్యవర్గం ఎన్నికలు పరిశీలకుడు బొండు గంగరాజు ఆధ్వర్యంలో శనివారం జరిగా యి.ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా కాకర చంద్రరావు, ప్రధాన కార్యదర్శిగా కిముడు మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు సభ్యులుగా వరప్రసాద్, రాజేశ్వరి, ఝాన్సీ, రమేష్‌నాయుడు, మురళీనా యుడు, పుష్పరాజు, లక్ష్మణరావు, చిట్టినాయుడు, పార్వతి తదితరులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ అన్ని వేళలా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయం తథ్యం


అరకులోయలో మాట్లాడుతున్న ఎంపీపీ ఉషారాణి, పార్టీ నాయకులు


దొన్నుదొర వ్యాఖ్యలను ఖండిస్తున్న ముంచంగిపుట్టు వైఎస్సార్‌సీపీ మండల నేతలు

- దొన్నుదొర.. దుష్ప్రచారం మానుకో
- వైఎస్సార్‌సీపీ నేతల హెచ్చరిక

అరకులోయటౌన్/ముంచంగిపుట్టు: పదవీ కాంక్షతో పార్టీలు మారుతూ గిరిజనుల ప్రయోజనాలను తన స్వార్థం కోసం పణంగా పెడుతున్న సివేరి దొన్నుదొరకు.. అడవి బిడ్డలు ఆప్యాయంగా గుండెల్లో పెట్టుకున్న వైఎస్సార్‌సీపీని విమర్శించే అర్హత లేదని అరకులోయ ఎంపీపీ రంజపల్లి ఉషారాణి అన్నారు. అరకులోయ, ముంచంగిపుట్టు ప్రాంతాల్లో శనివారం పార్టీ శ్రేణుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ ఉషారాణి, ముంచంగిపుట్టు మండ పార్టీ అధ్యక్షుడు పాంగి మల్లికార్జున్ మాట్లాడుతూ స్వప్ర యోజనాలు, లబ్ధి కోసం పనిచేసే దొన్నుదొర వైఎ స్సార్‌సీపీపై తప్పుడు వ్యాఖ్యలు చేయడం తగద న్నారు. అమాయక గిరిజనులను కులం పేరుతో రెచ్చగొడుతున్నారన్నారు. దుష్ప్రచారం మానుకోవా లని, ఇకపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కుట్ర రాజకీయాలు చేస్తున్న దొరకు గిరిజనులు బుద్ధి చెబుతారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు భీమరాజు, కన్వీనర్ సంపత్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ హస్తినకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గురు, యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, నాయకులు అప్పాలు, సుమిత్ర, వెంకటరావు, గోపాలరావు, మల్లేష్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగబంధు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రమేష్, ఎంపీటీసీ గణపతి, నేతలు జయదేవ్, సన్యా సిరావు, తిరుపతి, జగన్నాథం, నాగేశ్వరరావు, పులిరాజు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

చెన్నుపాటి సేవలు మరువలేనివి


చెన్నుపాటి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ నేతలు

ముంచంగిపుట్టు: ఉపాధ్యాయ ఉద్యమ పితామహులు చెన్నుపాటి లక్ష్మయ్య వర్థంతిని మండల కేంద్రంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా కార్య దర్శి ఎం.ధర్మారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్య మానికి చెన్నుపాటి చేసిన సేవలు మారువలేనివని, అతని జీవితం ఆదర్శప్రాయమన్నారు. రాజు, గోపి, శ్రీనివాసమూర్తి, త్రినాథం, సావిత్రి, సుమలత, సూర్యనారాయణ, గోవింద్ పాల్గొన్నారు.

రైతులకు భూ పట్టాల పంపిణీ


రైతులకు పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సీతమ్మ, సర్పంచ్ శివశంకర్

ముంచంగిపుట్టు: మండలంలో గల కిలగాడ పం చాయతీ పడాల్‌పుట్టు గ్రామంలో శనివారం 78 మంది గిరిజన రైతులకు జగనన్న శాశ్వత భూ హక్కు పట్టాలను ఎంపీపీ అరిసెల సీతమ్మ, సర్పంచు శివశంకర్ పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి, అన్ని విధా లుగా ఆదుకుంటోందన్నారు. ప్రభుత్వం అందిం చే ప్రతి రాయితీలను సద్వినియోగం చేసుకోని, ఆర్థికంగా ఎదగాలని కోరారు. పట్టాల పంపిణీ వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆర్‌ఐ భూపతిపడాల్, నాయకుడు జయదేవ్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం


రక్తదానం చేస్తున్న యువత

చింతపల్లిరూరల్: రక్తదానం చేసి ప్రతి ఒక్కరు ప్రాణదాతలు కావాలని గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర నిర్వాహణ కార్యదర్శి యూ.వి.గిరి అన్నారు. మండల కేంద్రంలో హెల్పింగ్ హ్యాండ్స్ గిరిజన ఉద్యోగుల సంఘం, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శని వారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా 25 యూనిట్ల రక్తం సేకరించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థి తుల్లో అవసరమైన వారికి రక్తం అందించేందు ఇలాంటి శిబిరాలు ఎంతగానో దోహదపడతాయ న్నారు. రక్తదానం చేసేందుకు అందరూ ముందుకు రావాలని కోరారు. హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు మల్లేష్, తిరుపతి, గిరిజన ఉద్యోగుల సంఘం సభ్యులు గంగరాజు, కాంతారావు, వెంకటరమణ, రాజశేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం


వై.రామవరంలో విద్యార్థుల ర్యాలీ


మారేడుమిల్లిలో అవగాహన కల్పిస్తున్న సంఘ సభ్యులు

వై.రామవరం/మారేడుమిల్లి: వై.రామవరం మం డలం పనసలపాలెం, మారేడుమిల్లి పాఠశాలల్లో విద్యార్థులకు వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పించారు. వినియోగదారుల సంఘం ప్రతినిధులు వీరారెడ్డి, భాస్కరరెడ్డి, సుజాత మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వి నియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు వ్యాసర చన, ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు.

బస్సు సర్వీసు పునరుద్ధరణ

సీలేరు: ఇటీవల పాడేరు నుంచి భద్రాచలానికి కలె క్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రారంభిం చిన ఆర్టీసీ బస్సు సర్వీసును మావోయిస్టుల వారో త్సవాల నేపథ్యంలో నిలిపివేశారు. అయితే శనివారం నుంచి వారోత్సవాలు ముగియడంతో సర్వీసు పునరుద్ధరించినట్టు డిపో మేనేజర్ శ్రీనివాస్ చెప్పారు. ఈ సర్వీసుకు త్వరలో రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తామన్నారు. విశాఖ నుంచి సీలేరు మీదుగా భద్రాచలం, విశాఖ–సీలేరు నైట్ సర్వీసులను పున రుద్ధరించినట్టు అధికారులు పేర్కొన్నారు.

ప్రతి గ్రామానికి సురక్షిత నీరు


పనులను ప్రారంభించిన సర్పంచ్ రాజు

సీలేరు: దారకొండ పంచాయతీ దారకొండ గ్రామంలో జల్‌జీవన్ పథకం ద్వారా నీటి సర ఫరా పనులను సర్పంచ్ రాజు శనివారంప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామంలో ప్రతి ఇంటికీ సురక్షిత నీరు అందించేందుకు పనులు ప్రారంభించామన్నారు. సుమారు రూ.7.5లక్షలతో పనులు చేపడుతున్నా మని, త్వరలో పూర్తి చేస్తామన్నారు. ప్రతి గ్రామా నికి సురక్షిత నీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఉందన్నారు. వార్డు సభ్యురాలు నర్సమ్మ పాల్గొన్నారు.

బియ్యం అక్రమ తరలింపుపై విచారణకు డిమాండ్


తహసీల్దార్ నర్సమ్మకు వినతిపత్రం అందజేస్తున్న గిరిజన సంఘం నేతలు

ముంచంగిపుట్టు: ప్రభుత్వం పేదలకు అందించే రేషన్ బియ్యంను అక్రమ తరలింపుపై విచారణ చేయాలని కోరుతూ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్య క్షుడు త్రినాథ్ తది తరులు శనివారం తహసీల్దార్ నర్సమ్మకు వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 7వ తేదీన రేషన్ బియ్యం అక్ర మంగా తరలిస్తుంటే కొత్తూరు జంక్షన్ వద్ద పట్టుకొని రెవెన్యూ అధికారులకు 19 బస్తాల బియ్యం, బొ లెరో పికప్ వాహనం అప్పగించామన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై తహసీల్దార్ నర్సమ్మ మాట్లాడుతూ బియ్యం తర లింపు విచారణ చేస్తున్నామని, అనంతరం బాధ్యు లపై చర్యలు తీసుకుంటామన్నారు. వైస్‌ఎంపీపీ సత్యనారాయణ, గిరిజన సంఘం నేతలు శ్రీను, భీమరాజు, శంకర్‌రావు, జీనబంధు, నారాయణ పాల్గొన్నారు.

వైభవంగా గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు


గౌరీపరమేశ్వరుల ఉత్సవ విగ్రహం ఊరేగింపులో భక్తులు

సాక్షి,పాడేరు: గత నెల రోజుల నుంచి పాడేరులో జరుగుతున్న గౌరిపరమే శ్వరుల ఉత్సవాలు శనివా రంతో ఘనంగా ముగి శాయి.గౌరిసేవాసంఘం ఆధ్వర్యంలో అన్ని వర్గాల భక్తుల సహకారంతో మధ్యాహ్నం ఉత్సవ మం డపం ప్రాంగాణంలో భారీ అన్నసమారాధనను నిర్వహించారు.అలాగే సాయంత్రం నుంచి గౌరిపరమే శ్వరుల ఉత్సవ విగ్రహాన్ని పాడేరు పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు.పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి, డప్పు వాయిద్యాలు హోరెత్తాయి. రాత్రి వరకు ఊరేగింపు సంబరం జరిగింది. అనంతరం సమీపం లోని గెడ్డలో గౌరిపరమేశ్వరుల ఉత్సవ విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పరమేశ్వరరావు, ప్రతినిధులు సతీష్, మోహన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.